# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 26 ఏప్రిల్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08


కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులు

## వీకెండ్ అభ్యర్థులు..

- స్థానికంగా ఉండరు ప్రజా సమస్యలు తెలియవు
- ఆస్తుల కోసమే వివేక్ కుటుంబం ఆరాటం
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



వివరాలు 6లో

# పట్టుమని పదిమంది పిల్లలు ఉండరు...
# అయిన లక్షలాది రూపాయలు...?

## స్కూళ్లతో సంబంధం లేని వారిని చైర్మన్లు ఎలా చేస్తారు?

- ఒకపక్క డ్వాక్రా అంటేనే కమిషన్ల కంపు
- ప్రజాధనం" వృధా అవుతుందా...?
- పాలేరు నియోజకవర్గంలో అమ్మ ఆదర్శ అభివృద్ధి పేరుతో లక్షల రూపాయలు.. వృధానేనా..?
- వెక్కిరిస్తున్న అసంపూర్తి నిర్మాణాలు..?
- బడిబాటలో చైతన్యం కొరబడటమేనా...?

పాలేరు ఏప్రిల్ 25(నినాదం న్యూస్): ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం లో లక్షలాది రూపాయలు ప్రజాధనం వృధా అవుతుందని ఆరోపణలు ఉన్నాయి. హడావుడిగా ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలలో జిల్లా పరిషత్ పాఠశాలలో మౌలిక సదుపా యాల కల్పన కోసం ఒక్కొక్క పాఠశాలకు 5 లక్షల నుండి 20 లక్షల 30 లక్షల వరకు కూడా నిధులు మంజూరు చేశారు. బిల్లులు రావడంలేదనే నెపంతో పలు పాఠశాలల్లో అసంపూర్తి నిర్మాణాలు వెక్కిరిస్తు న్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

వివరాలు 2లో



చివరిరోజు భారీగా

## నామినేషన్లు



**పెద్దపల్లి ప్రతినిది,ఏప్రిల్ 25( నినాదం న్యూస్):** పెద్దపల్లి (ఎస్సి) పార్లమెంట్ స్థానానికి చివరిరోజు నామినేషన్లు దాఖలయ్యాయి.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తరపున పి.సి.సి. జనరల్ సెక్రటరీ. పి.రఘునాథ రెడ్డి, బి.ఆర్.ఎస్. పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తరపున బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, బీజేపీ అభ్యర్థులుగా గోమాస శ్రీనివాస్, ఎస్. కుమార్, పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా (డెమోక్రటిక్) పార్టీ అభ్యర్థిగా మోతె నరేష్ నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తరపున జైపూర్ మండల ప్రెసిడెంట్ చేసిన ఫయాజ్, బహుజన్ ముక్తి పార్టీ అభ్యర్థిగా ఎం.వేణు గోపాల్, మన తెలంగాణ రాష్ట్ర సమైఖ్య పార్టీ అభ్యర్థిగా మేకల తిరుమల, యువతరం పార్టీ అభ్యర్థిగా చిలుక ఆనంద్.రాష్ట్రీయ మానవ్ పార్టీ అభ్యర్థిగా కంది చందు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ కు నామినేషన్లు సమర్పించారు. స్వతంత్ర అభ్యర్థులుగా లింగాల లచ్చయ్య, అర్నకొండ రాజు, పెగడపెల్లి రాజనర్సు, మామిడిపల్లి బాపయ్య, గడ్డం మారుతి, జాడి బాల్ రెడ్డి, దుర్గే ఈశ్వర్,దాగం శ్రీనివాస్, తాళ్లపల్లి నరేష్, కె. శేఖర్, దుర్గం రాములు నామినేషన్లు దాఖలు చేశారు.



## పారుపల్లిలో తాగునీటికి కటకట

ఖాళీ బిందెలతో ఆవేదన వ్యక్తం చేస్తున్న కాలనీ మహిళలు పట్టించుకోని అధికారులు



వివరాలు 6లో

## యంవీయస్సార్‌లో దేశీ డే వేడుకలు

మహేశ్వరం, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం నాదర్‌గుల్‌లోని మాటూరి వెంకట సుబ్బారావు ఇంజినీరింగ్ కళాశాల (ఎంవీఎస్ఆర్) లో సంగమమ్2024 లో భాగంగా రెండవరోజు దేశీ డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కళాశాలలోని 4వేలకు పైగా విద్యార్థినీ విద్యార్థులు దేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధమైన వస్త్రధారణతో అలరించారు.



వివరాలు 3లో

## బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ తులసిరామ్ నాయక్ ఆర్థిక సాయం



**మహేశ్వరం, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం గ్రామపంచాయతీ మైసిగండి గ్రామానికి చెందిన జటావత్ దేవా నాయక్ కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ రామావత్ తులసిరామ్ నాయక్ మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని మైసిగండి స్థానిక నాయకులతో కలిసి మృతుడి కుటుంబా సభ్యులకు భరోసా కల్పిస్తూ నేనున్నానని అందజేయడం జరిగింది. కార్యక్రమంలో శివ ఆర్ ఎస్ ఏ నాయకులు రమేష్ సాయిస్థానిక నాయకుడు తులసి రామ్ నాయక్, బంధువులు మిత్రులు స్నేహితులు కుటుంబ సభ్యులు స్థానిక వార్డు సభ్యులు గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోచారంలో భగ్గుమన్న పాత కక్షలు..!

**కత్తులు గొడ్డళ్లుతో దాడీ..**

**ఒకరి పరిస్థితి విషమం..?.. మరొకరికి తీవ్ర గాయాలు**





**పాలేరు ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** కూసుమంచి మండలం పోచారం గ్రామంలో బుధవారం సాయంత్రం పాత కక్షలు నేపథ్యంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై కత్తులు గొడ్డళ్ళతో దుండగులు దాడి చేయడంతో నిమ్మల ఉపేందర్ (35)కు తీవ్ర గాయాలు కావడంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసీయూ విభాగంలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే సంఘటనలో నిమ్మల లింగయ్య (45) అను వ్యక్తికి కూడా తీవ్ర గాయాలు కావడంతో చికిత్స పొందుతున్నాడు. గత కొంతకాలంగా బాధితులను మానసిక వేధింపులకు గురిచేస్తుండగా మందలించినందుకు కక్ష కట్టిన కొందరు దుండగులు ఈ దాడికి తెగబడ్డారని గ్రామస్తులు ప్రత్యక్ష సాక్షులు అంటున్నారు. నినాదం న్యూస్ సేకరించిన సమాచారం ప్రకారం గత కొంతకాలం నుండి2 కుటుంబాల మధ్య పాతకక్షలు ఉన్నట్లు తెలిసింది. దీంతో పగపెంచుకున్న దుండగులు కుటుంబంపై దాడి చేసినట్లు తెలుస్తోంది.

**కుటుంబానికి ప్రాణహాని ఉంది..**

దాడికి తెగబడిన కుటుంబం నుండి మా కుటుంబానికి ప్రాణహాని ఉన్నదని బాధితుడు నిమ్మల లింగయ్య విలేకరులతో అన్నారు. స్థానిక సిఐ ఎస్సై సంఘటనను విచారించి ప్రాణరక్షణ కల్పించాలని బాధిత కుటుంబం వేడుకుంటుంది.కాగా ఘర్షణ జరిగిన నేపథ్యంలో పోచారం గ్రామాన్ని సంఘటన ప్రదేశాన్ని కూసుమంచి సీఐ ఎస్ఐ సందర్శించి వివరాలు సేకరించారు.

## ట్రాక్టర్ ఢీకొని వృద్ధురాలు మృతి



**భీమదేవరపల్లి ఏప్రిల్25 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవర పల్లి గ్రామానికి చెందిన పోలు చంద్రమ్మ వయసు 91 సంవత్సరాలు కులం ముదిరాజు బుధవారం సాయంత్రం భీమదేవరపల్లి లోని కస్టమర్ సర్వీస్ పాయింట్ నందు పెన్షన్ డబ్బులు తీసుకొని భీమదేవరపల్లి లోని వాటర్ ట్యాంకు వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్ ను డ్రైవరు సాత్రబోయిన బోయిన రాజేష్ ట్రాక్టర్ను అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా, అతివేగంగా ఒక్కసారిగా రివర్స్ తీయడం వలన ట్రాక్టర్ వెనుక ఉన్నటువంటి చంద్రమ్మకి ట్రాక్టర్ ట్రాలీ ఢీకొనటం వలన మృతురాలు శరీరంపై బలమైన గాయాల అవ్వగా చికిత్స నిమిత్తం హనుమకొండలోని ఏకశిలా ఆసుపత్రిలో అడ్మిట్ చేయగా చికిత్స పొందుతూ మృతి చెందిందని డాక్టర్లు తెలియజేశారు. మృతురాలి కుమారుడు పోలు నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ములకనూరు ఎస్ఐ సాయి బాబు తెలిపారు.

# పట్టుమని పదిమంది పిల్లలు ఉండరు... అయిన లక్షలాది రూపాయలు...?

- స్కూళ్లతో సంబంధం లేని వారిని చైర్మన్లు ఎలా చేస్తారు?
- ఒకపక్క డ్వాక్రా అంటేనే కమిషన్ల కంపు
- ప్రజాధనం" వృధా అవుతుందా...?
- పాలేరు నియోజకవర్గంలో అమ్మ ఆదర్శ అభివృద్ధి పేరుతో లక్షల రూపాయలు.. వృధానేనా..?
- వెక్కిరిస్తున్న అసంపూర్తి నిర్మాణాలు..?
- బడిబాటలో చైతన్యం కొరబడటమేనా?



**పాలేరు ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం లో లక్షలాది రూపాయలు ప్రజాధనం వృధా అవుతుందని ఆరోపణలు ఉన్నాయి. హడావుడిగా ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలలో జిల్లా పరిషత్ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం ఒక్కొక్క పాఠశాలకు 5 లక్షల నుండి 20 లక్షల 30 లక్షల వరకు కూడా నిధులు మంజూరు చేశారు. బిల్లులు రావడంలేదనే నెపంతో పలు పాఠశాలల్లో అసంపూర్తి నిర్మాణాలు వెక్కిరిస్తు న్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

**పదిమంది పిల్లలు లేని చోట కూడా లక్షల వ్యయం అవసరమా..?**

కాగా నేలకొండపల్లి మండలంలోని 32 గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 43 ప్రాథమిక పాఠశాలలో ఉన్నాయని తెలుస్తోంది. ఇటీవల విద్యా కమిటీలకు పదవీకాలం ముగియటంతో రాష్ట్ర ప్రభుత్వం హడావుడిగా అమ్మ ఆదర్శ కమిటీలను ఆగ మేఘాల మీద డ్వాక్రా మహిళలను చైర్మన్గా ఎంపిక చేసినారు. స్కూల్లో పిల్లలు లేని వారిని హడావిడిగా చైర్మన్ల ని ఎంపిక చేయటంలో పలు ఆరోపణలు ఉన్నాయి. ఒకపక్క వేసవి సెలవులు వస్తున్నాయని తెలిసి మరోపక్క పార్లమెంటు ఎలక్షన్ల హడావిడి మరోపక్క డ్వాక్రా మహిళల సంఘాలపై, కమిషన్ల కంపు, అని తెలిసిన ఇవన్నీ కొనసాగుతున్న టైంలో హడావిడితో కమిటీలు వేయడం అదే కాకుండా వీటికి తోడు నెలలు గడుస్తున్న బిల్లులు రావడం లేదని వంకతో నాసిరకం నిర్మాణాలు పలు పాఠశాలలో దర్శనమిస్తున్నాయి.కనీసం విద్యార్థులు కాలకృ త్యాలు తీర్చుకునేందుకు ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు లేక డోర్లు లేక బహిరంగంగా కనిపిస్తున్నాయి. అయిన ఆర్థిక ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోలేదని ఆరోపణలు మండల వ్యాప్తంగా నియోజకవర్గ వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. కొన్ని కొన్ని పాఠశాలల్లో చేసిన పనులకు కనీసం వాటర్ క్యూరింగ్ కూడా చేయలేదని ఆరోపణలు సైతం ఉన్నాయి. ప్రధానంగా నేలకొండపల్లి మండలం లోని సుర్దే పల్లి ప్రాథమిక పాఠశాలలో 20 మంది విద్యార్థులు ముగ్గురు టీచర్లు ఉన్నారు. చెన్నారం ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు టీచర్లు పదిమంది విద్యా ర్థులు ఉన్నారు ఇక్కడ లక్ష నుండి రెండు లక్షల వరకు నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది. సుర్దేపల్లి పాఠశాలలో 7.90 లక్షల వ్యయంతో నిర్మాణాలు చేస్తు న్నారు. పాలేరు నియోజకవర్గంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నట్లు పలువురు తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు. నాణ్యత ప్రామాణాలు పాటిం చాల్సిన సంబంధిత మండల శాఖ ఏఈలు చూసి చూడనట్లుగా వ్యవహరించడం పట్ల విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్ర అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 24 నుండి ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు ఇచ్చిన నేప థ్యంలో వచ్చే విద్యాసంవత్సరానికైనా విద్యార్థు లకు మౌలిక సదుపాయాలు అందుతాయా? లేదా అని పలువురు తల్లిదండ్రులు ఆరోపిస్తు న్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి దుర్వినియోగం అవుతున్న పాఠశాలల నిధులపై సమీక్ష చేసి ఆకస్మికంగా పర్యటించాలని నియోజకవర్గ ప్రజలు విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు .

## రిసెప్షన్ వేడుకల్లో హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్



**మహేశ్వరం, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ చెందిన నాయకుడు చినావాత్ బాజా బాలిమ్ నాయక్ కుమారుడు హనుమంతు నాయక్ రిసెప్షన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, మాజీ సర్పంచ్ రామావత తులసి రామ్ నాయక్, రమేష్ నాయక్, రామావత్ రమేష్ నాయక్, సీనియర్ నాయకులు లావడ్యా గోపాల్ నాయక్, రాజు నాయక్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ జటావత్ జవహర్ లాల్ నాయక్లతో ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంతకు ముందు పలు నాయకులు రాజకీయవేత్తలు ఉద్యోగస్తులు స్నేహితులు బంధువులు హాజరై నూతన దంపతులని ఆశీర్వదించారు. సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు పెద్దలు తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన గిరిజన నాయకుడు సునీత శంకర్ నాయక్



**మహేశ్వరం, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అయినుల్ గ్రామానికి చెందిన పాత్లావత్ హున్యా కుమారుడు గోపాల్ – శ్రావణి వివాహానికి గురువారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం హస్తినాపురం పరిధిలోని జెడ్పి రోడ్ప్రధాన రహదారిపై పూజ కన్వెన్షన్ హాల్లో అంగరంగవైభవంగా వివాహవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర గిరిజన నాయకుడు సునీత శంకర్ నాయక్, గోపాల్, శ్రావణి, శంకర్ సునీత నాయక్ కార్యకర్తలు స్థానిక నాయకులతో కలిసి స్నేహ బంధువుల, మిత్రులతో హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు అభిమానులు స్నేహితులు బంధువులు తదితరులు పాల్గొన్నారు .

# భవిష్యత్తు తరాల బాగుకోసం నా మొదటి అడుగు

- నా దేవుడు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశీస్సులతో నామినేషన్ దాఖలు చేశా
- బడుగు బలహీన వర్గాల అభివృద్ధే నా లక్ష్యం
- నా ఊపిరి ఉన్నంతవరకు నా జాతి కోసం కొట్లాడుతా



**గోదావరిఖని ఏప్రిల్ 25 (నినాదం న్యూస్ ):** భవిష్యత్తు తరాల భావిభారత పౌరులకు బాగుకోసం నేను మొదటి అడుగు వేస్తున్నానని... పెద్దపల్లి ఇండిపెండెంట్ ఎంపీ అభ్యర్థి మేకల తిరుమల మాదిగ అన్నారు. గురువారం పెద్ద పెల్లి బస్టాండ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల అభివృద్ధిని కాంక్షిస్తూ నేను పయనం చేస్తానని వారు పేర్కొన్నారు. తన ఊపిరి ఉన్నంతవరకు మాదిగ జాతి గౌరవాన్ని కాపాడేందుకే ప్రయత్నం చేస్తానని వారు పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్లో ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. ఇప్పటివరకు గెలుపొందిన ఏ నాయకుడు కూడా పెద్దపల్లి పార్లమెంటుపై దృష్టి సారించలేదన్నారు. గత 40 ఏళ్లుగా ఇక్కడ సంపాదించుకొని గొప్పవారు అయ్యారే తప్పితే ఇక్కడి ప్రజల కోసం ఏమి చేసింది లేదని వారు అన్నారు. నిన్న మొన్నటిదాకా పెద్దపల్లి పార్లమెంట్లో ఎంపీగా ఎవరు ఉన్నారో కూడా జనాలకు తెలియకుండా పోయిందంటే దీనికంటే ఆశ్చర్యం లేదని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా వలసవాదులే ఎక్కువగా ఇక్కడ ఎంపీగా ఉండడం పరిపాటిగా మారిందని దానిని స్థానికులమే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీల కోసం జెండాలు మోస్తాం వారి గెలుపు కోసం అన్ని భరిస్తాం కానీ గెలిచాక మనల్ని మర్చిపోతారు. ఇదే పెద్ద పెల్లి పార్లమెంటు పరిధిలో జరుగుతుందని వారు తెలిపారు. గెలుపొందిన నాయకులు వ్యాపారాల పేరుతో పట్నంలో బాగా వేస్తారే తప్పితే ఏ ఒక్కరికి సాయం చేసిన దాఖలాలు లేవని పేర్కొన్నారు.

# పారదర్శకంగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ



**పెద్దపల్లి ప్రతినిది, ఏప్రిల్ 25( నినాదం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా అన్నారు. గురువారం ఆయన జిల్లా కలెక్టరేట్లో లోక్ సభ ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా, పోలీస్ పరిశీలకులు మనీష్ చౌదరి, పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ బి.సంతోష్, సహాయ అసెంబ్లీ సెగ్మెంట్ రిటర్నింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రావీష్ గుప్తా మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ విభాగాలు నిర్వహించే కార్యక్రమాల నివేదికలను సకాలంలో సమర్పించాలన్నారు. ప్రతి రోజు వార్తా పత్రికలలో ఎన్నికలకు సంబంధించి వచ్చే ప్రకటనలు, పెయిడ్ న్యూస్ వార్త వివరాలు, సివిజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులు, ఎన్నికల తనిఖీలలో చేస్తున్న జప్తు వివరాలు ఎప్పటికప్పుడు సమర్పించాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో వివిధ రాజకీయ పార్టీల స్టార్ క్యాంపైనర్లు పర్యటించే సమయంలో వీడియో బృందాలతో పాటు అధికారులు తప్పనిసరిగా వెళ్లాల న్నారు. ప్రచారంలో ఏదైనా వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో తుది ఓటర్ జాబితా రూపొందించి, ఓటర్ స్లిప్పుల పంపిణీ పురోగతికి సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు మెటీరియల్ తరలిం చేందుకు అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకో వాలన్నారు. ముందస్తుగా రూట్ పరిశీలించాలని సూచించారు. పట్టణ ప్రాంతాలలో ఇరుకు వీధుల్లో పోలింగ్ కేంద్రాలుంటే ముందుగానే పరిశీలించాల న్నారు. పోలింగ్ సమయంలో ఎన్నికల ఏజెంట్లకు సెల్ ఫోన్ అనుమతి ఉండదన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఏజెంట్లు ఓటర్లతో సంభాషించ డానికి వీలుల ేదని స్పష్టం చేశారు. దీనిపై పోలింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీచేయాలన్నారు.పోలింగ్ సమయంలో ప్రజలు గుమీగూడకుండా జాగ్రత్త వహించాల న్నారు. ఓటరు జాబితా దగ్గరి నుంచి కౌంటింగ్ ముగిసే వరకు ప్రతి అంశంలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ ఇబ్బందులు రాకుండా ఉండాలన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ఇప్పటి వరకు కట్టుదిట్టంగా ఏర్పాటు చేశామని ఇదే స్ఫూర్తితో పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పెద్దపల్లి పార్లమెంట్ పోలీస్ పరిశీలకులు మనీష్ చౌదరి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే దిశగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. నిష్పక్షపాతంగా పారద ర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల ర్యాలీలకు, సభలకు అనుమతులు ఇచ్చే సమయంలో నిబంధనలు పాటించాలన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా మాట్లాడుతూ అభ్యర్థుల ప్రచార ఖర్చుల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. స్టాటిక్ సర్వేలెన్సు, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వేలన్సు, వీడియో వ్యూయింగ్ , అకౌంటింగ్ బృందాలు వారికి కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించాల న్నారు. ఎన్నికల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను పాటించాలని, ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, నగదు, ఆభరణాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు అందించాలని అన్నారు. లిపెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో మొత్తం 15 లక్షల 92 వేలకు పైగా ఓటర్లు ఉన్నారన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ రేపటి నుంచి ప్రారంభిస్తామన్నారు. వేసవిలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాల కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందిస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. బ్యాంకర్లతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకులలో జరిగే అనుమానాస్పద లావాదేవీల వివరాలు సేకరిస్తున్నామని అన్నారు .పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన మేర ఈవీఎం యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మొదటి దశ ర్యాండమైజేషన్ తర్వాత అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా ఈవీఎం యంత్రాలను తరలించి స్ట్రాంగ్ రూంలలో భద్ర పర్చామన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా అవసరమైన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు రిసెప్షన్ కేంద్రాలను సిద్ధం చేయనున్నట్లు అన్నారు. పోలింగ్ లో పెద్ద ఎత్తున ఓటర్లు పాల్గొని పోలింగ్ శాతం పెరిగే దిశగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డిసిపి మంచిర్యాల, డిసిపి పెద్దపల్లి చేతన, పెద్దపల్లి అదనపు కలెక్టర్లు జే.అరుణశ్రీ, శ్యామ్ ప్రసాద్ లాల్, జగిత్యాల, మంచిర్యాల అడిషనల్ కలెక్టర్ లు, రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, హనుమా నాయక్, ఏసీపీలు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

-

## దుకాణదారునికి జరిమానా విధించిన మున్సిపల్ సిబ్బంది



**గోదావరిఖని ఏప్రిల్ 25 (నినాదం న్యూస్ ):** నగర రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదేశాల మేరకు మునిసిపల్ సిబ్బంది గురువారం కళ్యాణ్ నగర్ లోని ఒక కిరాణా దుకాణంలో తనిఖీ చేసి నిషేధిత ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకొని దుకాణదారుకు రూ 5500/-జరిమానా విధించారు. తనిఖీలలో మధుకర్,శ్రీకాంత్,యూసఫ్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల కష్టాలను తీర్చండి



**గోదావరిఖని ఏప్రిల్ 25 (నినాదం న్యూస్ ):**
లింగాపూర్ గ్రామంలోని ఉపాధి హామీ కూలీలు ఇక్కట్లు పడుతున్నారని అధిక కొలతలతో పనిచేయలేక పోతున్నారని పని భారంతో అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.లింగాపూర్ గ్రామంలోని ఊరకుంట చెరువులో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలు నిమ్మరాజుల రవికి మొరపెట్టుకోవడంతో వారి నుండి సంతకాలు సేకరించి సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అంతర్గాం ఎంపీడీవో ఎంఎ అలీమ్ కి అందజేశారు. గతంలో పలుగు పారకు వేతనం కట్టిచ్చేవారని అంతేకాకుండా పలుగు పార తట్టకూ కూలీలకు ప్రభుత్వమే వేతనం కట్టిచ్చేదని ఇప్పుడు అవి కూడా ఇవ్వడం లేదని మళ్లీ తప్పకుండా వారికి పలుగు పార తట్ట ఇచ్చి అధిక కొలతలు తగ్గించి ఉపాధి హామీ కూలీలను ఆదుకోవాలని వెంటనే పనిచేస్తున్న స్థలాన్ని సందర్శించి వారికి న్యాయం చేయాలని నిమ్మరాజుల రవి కోరారు

## ఆవుపై దాడి చేసిన నిందితుల అరెస్టు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25(నినాదం న్యూస్):**
ఈనెల 23న మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని మాల గురజాల గ్రామస్తుడు చల్లూరి దయాకర్ కు చెందిన ఆవును చంపడానికి ప్రయత్నించిన ఇద్దరు నేరస్తులను గురువారం రూరల్ పోలీసులు అరెస్టు చేశారు.సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ అఫ్జలొద్దీన్ వివరాలు తెలిపారు.రంగపేట గ్రామ సమీపంలో ఆవు కాళ్ళు నరికిన విషయమై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అనుమానితులైన దుగుట వెంకటస్వామి,కుమ్మరి కళ్యాణ్ లను విచారించగా విరిరువురు గతంలో అవులను,ఎద్దులను దొంగతనం చేసి వాటిని చంపి మాంసాన్ని గుర్తుతెలియని వ్యక్తులకు అమ్మి డబ్బులు సంపాదించే వారిమని తమ నేరాన్ని ఒప్పుకున్నారని సిఐ తెలిపారు.వీరిపై గతంలోను పలు పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదై ఉన్నాయని,నేరస్థుల వద్ద నుండి గొడ్డలి,కత్తి,రెండు కొబ్బరి తాళ్ళు,ఒక స్కూటీని జప్తు చేసి రిమాండ్ కి తరలించినట్లు సిఐ తెలిపారు.మూగ జీవాలను చంపినా,వాటిపై ఎవరైనా దాడులు చేసి గాయపరిచినా వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు.ఈ సమావేశంలో తాల్లగురిజాల ఎస్ఐ నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# పారుపల్లిలో తాగునీటికి కటకట

**-ఖాళీ బిందెలతో ఆవేదన వ్యక్తం చేస్తున్న కాలనీ మహిళలు**

**-పట్టించుకోని అధికారులు**



**మంథని ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలో తాగునీటికి కటకట నెలకొంది. మండు వెసవిలో తీవ్రమైన ఎండలతో గుక్కెడు నీరు లేక గ్రామంలోని ఎస్సీ ఎస్టీ కాలనీవాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గ్రామంలో తాగునీటి సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన నాలుగు మోటర్ల గాను ఒకే మోటార్ ద్వారా నీటి సరఫరా చేయడంతో కాలనీవాసులకు నీరందే పరిస్థితి లేకుండా పోయింది. తాగునీటి సరఫరా జరగకపోవడంతో వేసవికాలం దప్పిక తీరక తమ గొంతెండి పోతుందని కాలనీవాసులు వాపోతున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన సమస్య పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తమను పట్టించుకోవడం లెదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్య పరిష్కరించి తమ ఇబ్బందిని దూరం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు

**ఎన్నికల పరిశీలకులను కలిసిన సీపీ శ్రీనివాస్**



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 25 ( నినాదం న్యూస్):** పెద్దపల్లి నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికల కు పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేసినట్లు రామగుండం సీపీ శ్రీనివాస్ తెలిపారు. గురువారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలమంలో పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ జనరల్ ఎలక్షన్ అబ్జర్వర్ సాధారణ పరిశీలకుడు రవీష్ గుప్తా, పోలీసు పరిశీలకుడు: మనీష్ చౌదరి, వ్యయ పరిశీలకుడు సమీర్ నైరంతర్యా లను సీపీ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం జరిగిన సమీక్ష సమావేశంలో సీపీ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేలా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్, కౌంటింగ్ సందర్భంగా ఏర్పాటు చేయనున్న బందోబస్తు గురించి వివరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఫ్రీ అండ్ ఫెయిర్ పద్ధతి లో ప్రజలు తమ ఓటు హక్కు ను స్వేచ్ఛ గా వినియోగించుకొనే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. డబ్బు, మద్యం ప్రలోబాలకు గురిచేసే ఎలాంటి వస్తువులు అక్రమ రవాణా చేయకుండా చెక్ పోస్ట్ లను ల ఏర్పాటు చేశామన్నారు. అక్రమంగా తరలిస్తున్న డబ్బు, మద్యం, ఇతర నగదు మరియు ఇతర వస్తువులను సీజ్ చేస్తున్నామన్నారు. ఎన్నికలవేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు ట్రబుల్ మాంగర్స్ ను బైండోవర్, రౌడీ షీటర్స్ కు కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో గ్రేహౌండ్స్, స్పెషల్ పార్టీ పోలీసులతో కూబింగ్ ఆపరేషన్ లు, ఏరియా డామినేషన్, ప్రాణహిత సరిహద్దు ప్రాంతం, ఫెర్రి పాయింట్స్ ప్రాంతాలలో డ్రోన్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు సరిహద్దు రాష్ట్ర, జిల్లాల పోలీస్ అధికారుకులతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాలలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం, %=ాా%, కల్వర్ట్ చెకింగ్స్, ఆకస్మిక వాహన తనిఖీలు చేస్తున్నామన్నారు. ప్రజలకు ఓటు హక్కు వినియోగం పై కళా బృందాలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో గ్రామాలలో, పట్టణాల్లో కేంద్ర సాయుధబలగాలు మరియు జిల్లా పోలీస్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని పరిశీలకులకు తెలియజేశారు.

# కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులు వీకెండ్ అభ్యర్థులు..



**పెద్దపల్లి, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** కాంగ్రెస్, బీజేపీ ఎంపీ అభ్యర్థులు స్థానికులు కాదని వారి స్వప్రయోజనాల కోసమే ఎంపీలుగా గెలిచేందుకు తాపత్రయపడుతున్నారని ప్రజా సమస్యలు తెలియని నాయకులు బిజెపి కాంగ్రెస్ అభ్యర్థులని మాజీ మంత్రి పెద్దపల్లి పార్లమెంట్ డిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. గురువారం పెద్దపల్లి నియోజకవర్గం లోని ఓదెల కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో రోడ్డు షోలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అన్ని ఆగమాగం అయ్యాయని అన్నారు. వీకెండ్ నాయకులకు ఓట్లు వేసి గెలిపిస్తే పెద్దపల్లి జిల్లా అభివృద్ధి వెనుకబడిపోతుందని ఇలాంటి నాయకులకు ఓట్లు వేయవద్దని మాజీ మంత్రి ఈశ్వర్ ప్రజలను కోరారు. వేల కోట్ల రూపాయలు ఉన్న వివేక్ కుటుంబం పెద్దపల్లి అభివృద్ధికి ఏం చేసిందని ప్రశ్నించారు. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు ఎవరు కూడా స్థానికులు కాదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 120 రోజుల్లోనే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై విసుగు చెందారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని ఆగమాగం అయ్యాయని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఒక్క ఎకరా కూడా పొలాలు కూడా ఎక్కడ ఎండిపోలేదని అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ 120 రోజుల పాలనలోనే నీళ్లు లేక కాల్వ శ్రీరాంపూర్, ఓదెల మండలాలలోని పొలాలు మొత్తం ఎండిపోయాయని దీంతో రైతులు ఎంతో ఆవేదన చెందుతున్నారని అన్నారు. ప్రతి ఎకరానికి నీరు అందించేలా ప్రాజెక్టులను కట్టి కెసిఆర్ రైతులను ఎంతో ఆదుకున్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్ర కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని గ్రామ గ్రామాన ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. వేల కోట్ల రూపాయలు ఉన్న వివేక్ పెద్దపల్లి లో ఒక ఫ్యాక్టరీ అయిన పెట్టారా అని ఇక్కడ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారా అని ప్రశ్నించారు. తమ ఆస్తులను కాపాడుకోవడానికి మళ్లీ పదవులు కావాలని వస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులది పెద్దపల్లి కాదని, వాళ్లంతా హైదరాబాదుకు చెందినవారని ఆరోపించారు. తనది పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం కుమ్మరికుంటలో పుట్టి పెరిగానని, జిల్లాలో ఉన్న సమస్యలతో పాటు కార్మికులు రైతుల సమస్యలు అన్ని తెలుసని అన్నారు. కార్మికుని బిడ్డగా ఈ ప్రాంత మనిషిగా గెలిచినా ఓడినా తాను ఇక్కడే ఉంటానని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ గెలిస్తేనే తెలంగాణ గొంతు ఢిల్లీలో వినపడుతుందని అన్నారు. పెద్దపల్లి ఎంపీగా ఒక అవకాశం ఇచ్చి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కొప్పుల ఈశ్వర్ ప్రజలను కోరారు.

## గర్రెపల్లిలో ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ



**సుల్తానాబాద్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** గర్రెపల్లిలో ప్రపంచ మలేరియా దినోత్సవర్యాలీ పి హెచ్ సివైద్యాధికారిడాక్టర్అనుదీప్ఆధ్వర్యం లో నిర్వహించారు.ఈ మేరకు సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని పి హెచ్ సి వైద్యా ధికారి డాక్టర్ ఆనుదీప్ ఆధ్వర్యంలో వైద్య సి బ్బంది గర్రెపల్లి గ్రామపుర వీధుల్లో తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో దోమలు ని ర్మూలన,దోమ కాటు వలన వచ్చువ్యాధులు, వా టి నివారణ కు తీసుకోవాల్సిన జాగ్రత్త లు గురిం చి వివరిస్తూ నినాదాలు చేస్తూ పురవీధుల్లో తి రుగుతూర్యాలీ నిర్వహించారు.ఈ కార్య క్రమం లో వైద్యాధికారి డాక్టర్ అను దీప్ తో పాటు డా క్టర్ శ్రీజ,సూపర్ వైజర్ లు,ఏఎన్ఎం లు, ఆశా లు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా వాహనాల తనిఖీ



**మంచిర్యాల్ టౌన్ ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** పార్లమెంట్ ఎలక్షన్ కోడ్ లో భాగంగా మంచిర్యాల పట్టణంలో స్థానిక ఓవర్ బ్రిడ్జి ప్రాంగణంలో మంచిర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ బన్సీలాల్ ఆధ్వర్యంలో వివిధ వాహనాల తనిఖీ చేస్తూ అక్రమ డబ్బు మందు సరఫరా కాకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపిస్తున్నారు. అనుమానితుల వాహనాలను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్నారు. ఓటును స్వచ్ఛందంగా వేయడంలో డబ్బు మందు అక్రమ రవాణా ప్రభావం ఉండకూడదు అనే అంకితభావంతో ఎలక్షన్ కమిషన్ స్పష్టమైన ఆదేశాలను అమలు చేస్తున్నారు.వాహనాల తనిఖీ భాగంగా పలువురు ఎస్సైలు మరియు కానిస్టేబుల్ బృందం పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి గోమాసె శ్రీనివాస్ నామినేషన్ దాఖలు



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్ ):** పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా గోమాసె శ్రీనివాస్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ , జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాలు శ్రీమతి బల్మూరి వనిత లతో కలిసి ఆయన రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ కు నామినేషన్ పత్రాలు అందజేశారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం, మేడారంలో ర్యాలీ





**ధర్మారం ఏప్రిల్ 26 ( నినాదం న్యూస్)** ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుస్మిత , దోమలు మూతలు లేని నీటి నిల్వలలో మాత్రమే గుడ్లు పెడతాయని అవి పెరిగి పెద్దవై ఇండ్లలో ప్రవేశించి మనుషుల రక్తం పీల్చుతాయి. తద్వారా మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా మెదడువాపు మరియు బోదకాలు వంటి వ్యాధులు వ్యాధిగ్రస్తుల నుండి ఆరోగ్యవంతులకు వ్యాపింప చేస్తాయి అని అనాఫిలిస్ దోమకాటు ద్వారా మలేరియా, ఏడిస్ దోమకాటు ద్వారా డెంగ్యూ చికెన్ గున్యా,క్యూలెక్స్ దోమకాటు ద్వారా బోధవ్యాధి మెదడువాపు, మాన్ సోనియా దోమకాటు ద్వారా బోధవ్యాధి వంటి వ్యాధులను కలుగజేస్తాయి.కావున వ్యక్తి పరంగా కుటుంబ పరంగా ఇంటి పరిసరాలలోని నీటి నిల్వలను తొలగించి పనికిరాని పాత్రలు కుండలు చిప్పలు పనికిరాని బకెట్లు ప్లాస్టిక్ సీసాలు డబ్బాలు టైర్లు తొలగించి నీటి తొట్టెలు సంపులు ఓవర్ హెడ్ ట్యాంకులపై మూతలు పెట్టి ప్రతి శుక్ర మంగళవారాలలో డ్రై డే పాటించాలని నీటి నిల్వలు శుభ్రపరచి ఆరిన తర్వాత నింపుకోవాలని తెలిపి వాడి పాడేసిన ప్లాస్టిక్ కప్పులు సంచులు గ్లాసులు మురికి కాల్వలలో వేయరాదని సెప్టిక్ ట్యాంకుల గాలి గొట్టాలకు జాలీలు అమర్చి ఇంటి కిటికీలకు గుమ్మాలకు మెష్ లు అమర్చి దోమతెరలను వాడాలని నీటి నిల్వలలో ఆయిల్ బాల్స్ వేయాలని,సమాజపరంగా వీధులన్నీ శుభ్రంగా ఉంచాలని మురికి కాల్వల లో చెత్తాచెదారం లేకుండా చూడాలని ఎప్పటికప్పుడు పూడిక తీసివేయాలని తెలిపినారు. గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు నాయకులు వ్యాధులు ప్రబలినప్పుడు స్థానిక ఆరోగ్య సిబ్బందికి తెలియజేసి సలహాలు సూచనలు పాటించాలని తెలిపినారు. రక్త పరీక్షల ద్వారా మలేరియా వ్యాధి నిర్ధారణ జరిగితే పూర్తి చికిత్సకు మందులు అందించి మలేరియా వ్యాధి ప్రబలిన చోటఆరోగ్య శిభిరాలను ఏర్పాటు చేసి పరిసరాల పరిశుభ్రత పాటించి దోమల నియంత్రణకు మందులు చల్లడం పొగ పెట్టడం వంటి చర్యలు చేపట్టి దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టవచ్చునని తెలిపినారు.దోమలను నిర్మూలించి - దోమ కాటు నుండి రక్షించుకో పచ్చని డాక్టర్ సుస్మిత ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమర్నాథ్ హెల్త్ సూపర్వైజర్ జయ మలేరియా డాక్టర్ దామోదర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగర్భ శ్రీమంతునికి భూగర్భ కార్మికునికి మధ్య పోటీ



**ధర్మారం ఏప్రిల్ 26 ( నినాదం న్యూస్):**
పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు బొట్ల వనపర్తి గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ధర్మారం మండల టిఆర్ఎస్ కార్యకర్తలు నియోజకవర్గ ఇన్చార్జి రఘువీర్ సింగ్ , కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని తొ సమావేశమై ఆలయంలో అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలుపొందాలని ముడుపు కట్టి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇది ఆ గర్భ శ్రీమంతునికి భూగర్భ కార్మికునికి మధ్య జరుగుతున్న పోటీ అని ఆచరణకు సాధ్యం కాదు కానీ హామీలను గత శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గుప్పించి ప్రజలను మోసం చేసి అధికారాన్ని చేపట్టింద, అలాగే కొద్ది మెజారిటీలో కొప్పుల ఈశ్వర్ ఓడిపోవడం జరిగిందని, మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు స్కూటీ జితేంద్ర రావు అభిప్రాయం వ్యక్తం చేశారు. మండల నాయకులు అందరం ఒక తాటిపైకి వచ్చి ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో కొప్పుల ఈశ్వరుని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్ని వర్గాల తోని సత్సంబంధాలు కలిగిన వ్యక్తి అంటే ఈశ్వరి అని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, పాకాల రాజయ్య అన్నారు. అందరం నియోజకవర్గ ఇన్చార్జి రఘువీర్ సింగ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయి అని కొత్తగా రుణమాఫీ మళ్ళీ తేదీని ప్రకటించి మరొకసారి తెలంగాణ ప్రజలను మోసం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నారు అని కానీ ఈసారి తెలంగాణ ప్రజలు మోసపోరని కచ్చితంగా కారు గుర్తుకు ఓటు వేస్తారని మాజీ సీఎం కేసీఆర్ అడుగుజాడల్లో నడవడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలంగాణ ప్రభుత్వం ఒక ఎకరం వరి పంట ఎండిపోయిన దాఖలాలు లేవని కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెద్దపల్లి నియోజకవర్గంలో 10 వేల ఎకరాలు వరి పంట ఎండిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం బుచ్చయ్యపల్లె, నరసింహుల పల్లె. గ్రామాలలో ఇంటింటికి తిరిగి ఓటర్లను కొప్పుల ఈశ్వర్ కు ఓట్లు వేయాలని నాయకులు అభ్యర్థించారు.

## మరకత శ్రీలక్ష్మీ గణపతి దేవస్థానం అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు



**అల్వాల్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** అల్వాల్ పట్టణ పరిధి కనజీగూడలోని మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుండి ఆదివారం వరకు జరుపుటకు అన్ని ఏర్పాట్లు చేశామని.. విశేష భక్త జనవాహినికి ఇదే మా ఆహ్వానమని గురువారం ఆలయ నిర్వాహకులు, వ్యవస్థాపకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న వారికి బలము జ్ఞానము ఐశ్వర్యము ధనము విద్య ఆరోగ్య వ్యాపార అవిఘ్నసిద్ధి ధన ధాన్య సమృద్ధి ఆటంకాలు తొలగి సకల శ్రేయస్సు కలుగుతాయని పేర్కొన్నారు. మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో అంగరంగ వైభవంగా సమప్తి పూర్వకంగా జరిగే అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలకు తరలి రావాలని భక్తులను కోరారు. శుక్రవారం ఉదయం సుప్రభాత సేవ, విశేష అభిషేకంతో అంకురార్పణ అగ్ని ప్రతిష్టాపన ప్రత్యేక హోమాలు ఉంటాయని శాస్త్రి వివరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు ఆరంజ్యోతి, గీతప్రియలు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో సత్తా చాటిన చొప్పదండి విద్యార్థిని

**చొప్పదండి ఏప్రిల్ 25 (నినాదం న్యూస్)** ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఉడుత నక్షత్ర ఉత్తమ ప్రతిభను కనబరిచి ఎంపీసీ విభాగం లో 983 మార్కులను సాధించి సత్తా చాటింది. కరీంనగర్ జిల్లా చొప్పదం డి మండల కేంద్రానికి చెందిన గుణశేఖర్-భార్గవి దంపతుల కుమార్తె నక్షత్ర కరీంనగర్ లోని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల ఎంపీసీ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదివింది. నక్షత్ర తల్లిదండ్రులు ఆయిల్ మిల్, లేడీస్ సంపోరియంలో వ్యాపారం చేసుకుంటూ తన కుమార్తెను చదివించడంతో నక్షత్ర ప్రణాళిక బద్ధంగా చదివి ఎంపీసీ విభాగంలో మొత్తం 1000 మార్కులకు గాను 983 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచింది.

## మండల సర్వసభ్య సమావేశం వాయిదా



**ధర్మారం ఏప్రిల్ 25 ( నినాదం న్యూస్):**
ఈరోజు జరగవలసిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం కోరం లేక పోవడంతో వాయిదా వేస్తున్నట్లు మండల పరిషత్ అధ్యక్షురాలు ముత్యాల కరుణశ్రీ బలరాం రెడ్డి ఆదేశానుల మేరకు వాయిదా వేసినట్లు మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుల విస్తృత ప్రచారం



**అల్వాల్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):**
మల్కాజ్గిరి పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అల్వాల్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశానుసారం అల్వాల్ 134 డివిజన్ ఓల్డ్ ఆల్వాల్ లోని బండ బస్తి కుమ్మరి బస్తీలలో ఇంటింటికి తిరుగుతూ, కరపత్రాలను పంచుతూ, ఓటర్లను చేయి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, కొండల్ రెడ్డి, సూర్యకిరణ్, రాజసింహారెడ్డి, అశోక్ కుమార్ నాగేశ్వరరావు, దేవేందర్, బలవంతరెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, సిఎల్ యాదగిరి, ఉదయ్, ప్రవీణ్, మధు, బబిత, గాయత్రి, లావణ్య కృష్ణ, శశికళ, నిర్మల, శ్రీనివాస్ గౌడ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానాన్ని టిఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఖాయం



**అల్వాల్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :**
మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానాన్ని టిఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఖాయమని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి. వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అల్వాల్ డివిజన్ లోని రిట్రీట్ కాలనీలో రాగిడి లక్ష్మారెడ్డి మద్దతు పలుకుతూ ప్రచారం నిర్వహించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి. వెంకటపురం డివిజన్లో కార్పొరేటర్ తన అనుచర వర్గంతో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి కేవలం టిఆర్ఎస్ తోనే సాధ్యమన్నారు. నియోజకవర్గంలో అన్ని ఎమ్మెల్యే స్థానాలు టిఆర్ఎస్ పార్టీకి చెందిన వారిని ఎంపీ స్థానం కూడా టిఆర్ఎస్ పార్టీ ఉన్నట్లయితే అభివృద్ధి వేగంతో అభివృద్ధి చెందుతుందన్నారు. అనిల్ కిషోర్, వియన్ రాజు, మల్లేష్ గౌడ్, సతీష్,సుభాష్ ,అన్నపూర్ణ, శరణ్ గిరి, రాజేందర్, యాదగిరి గౌడ్, జామ, పాల్గొన్నారు

### ఐఐటి జెఈఈ మెయిన్స్ 2024 ఫలితాలలో

# అల్ఫోర్స్‌కు జాతీయస్థాయి అత్యున్నత ర్యాంకులు






**-మెయిన్స్ ఫలితాలలో అల్ఫోర్స్ కు ర్యాంకుల పంట**

**-నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్టుదల అహర్నిషల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘన విజయం**

**-ఐఐటీ, అడ్వాన్స్ పరీక్ష వ్రాయుటకు ఎంపికైన విద్యార్థులకు అత్యుత్తమ అధ్యాపక బృందముచే కోచింగ్ ఇవ్వబడును.**

**డా వి. నరేందర్ రెడ్డి చైర్మెన్ అల్ఫోర్స్ విద్యాసంస్థలు**

**కరీంనగర్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్ ):** గురువారం రోజున ప్రకటించ బడిన ఐఐటి, జెఈఈ మెయిన్స్ 2024 ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని తెలుపుటకు సంతోషిస్తున్నాను.యమ్. హర్షిత్ 252 వ ర్యాంకుతో అత్యున్నత స్థానంలో నిలువగా, ఏ. వర్ధన్ రావు 444 వ ర్యాంకు, పి.మనోహర్ 466వ ర్యాంకు, జి. శ్రీహాస్ 503 వ ర్యాంకు, బి. భరధ్వాజ్నాయక్ 781 వ ర్యాంకు, పి. చందన 1213 వ ర్యాంకు, సత్యాఅమూల్యా 1301వ ర్యాంకు, సుభోదాచౌదరి 1367 వ ర్యాంకు, కె.శ్రీనిధి 1562 వ ర్యాంకు, యమ్.డి.షఫిక్ 1603 వ ర్యాంకు, మిత్ర 1612 వ ర్యాంకు, సి. హెచ్. అనూహ్య 1632 ర్యాంకు, ఏ. శివవరుణ్ 1719 వ ర్యాంకు, యన్. ప్రణయ్ 1721 వ ర్యాంకు, పి. రాహుల్ 1751 వ ర్యాంకు, యమ్. ప్రరిణీత్ రెడ్డి 1912 వ ర్యాంకు, జె. ఉమామైత్ర 1953 వ ర్యాంకు, ఎల్, అరుణ్కుమార్ 2353 వ ర్యాంకు, సి. హెచ్. సిద్దార్థ 2444 వ ర్యాంకు,పి.రాఘవీరారెడ్డి 2510 వ ర్యాంకు, కె.విశాల్ రెడ్డి 2557 వ ర్యాంకు, కె. రోహన్ ప్రీత్ 2643 వ ర్యాంకు, జె.హర్షవర్ధన్ 2908 వ ర్యాంకు, జి. లాహరి 2965 వ ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ కీర్తిని మరింత ఇనుమడింపజేశారు.1000 లోపు 05 ర్యాంకులు, 5000 లోపు 34 ర్యాంకులు 461 మంది విద్యార్థులు ఐఐటీ , అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించడం విశేషం. రాబోయే ఐఐటీ, అడ్వాన్స్ పరీక్ష వ్రాయుటకు ఎంపికైన విద్యార్థులకు అత్యుత్తమ అధ్యాపక బృందముచే కోచింగ్ ఇవ్వబడును. 23,24 విద్యా సంవత్సరముులో 30 మంది విద్యార్థులు ప్రతిష్టాత్మక ఐఐటీ లలో సీట్లు సాధించగ 66 మంది విద్యార్థులు వివిధ ఎన్ఐటీ లలో సీట్లు సాధించారు. పటిష్ట ప్రణాలికతో విద్యా భోధన నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్టుదల అహర్నిషల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘన విజయం సాధించగలిగిందని ఈ సందర్భంగా తెలియజేయుచున్నాను.రాబోయే ఐఐటీ అడ్వాన్స్ పరీక్షలో కూడ మా అల్ఫోర్స్ విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించి ప్రతిష్టాత్మక,ఐఐటీ లలో సీట్లు సాధిస్తారని నేను విశ్వసిస్తున్నాను.ప్రతి సంవత్సరము ఐఐటి,నీట్ పోటీ పరీక్షలలో అల్ఫోర్స్ విద్యార్థులు రాణిస్తున్నందుకు నాకెంతో ఆనందంగా ఉంది. ఐఐటి జెఈఈ మెయిన్ 2024 ఫలితాలలో జాతీయస్థాయి అత్యున్నత ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ చిన్నారులను వారి తల్లిదండ్రులను మన. స్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇంతటి ఘన విజయమునకు తోడ్పడిన మా అధ్యాపక అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# విశిష్టమైన ఫలితాలను అందించిన శ్రీ వశిష్ట




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ఫలితాలలో "శ్రీ వశిష్ట" విద్యాసంస్థలు మార్కుల ప్రభంజనాన్ని సృష్టించాయని శ్రీ వశిష్ట విద్యాసంస్థల అసోసియేట్ డీన్ కరణం అనూప్ చక్రవర్తి అన్నారు. ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు 466 మార్కులు సాధించిన తాడూరి శ్రీనిజను స్థానిక సృజన కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ మిరియాల శ్రీనివాసరావు, కరస్పాండెంట్ మిర్యాల రవికుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కవి,గాయకుడు ,శ్రీ వశిష్ట విద్యా సంవస్థల అసోసియేట్ డీన్ కొంపల్లి దశరథ మాట్లాడుతూ" శ్రీ వశిష్ట" విద్యాసంస్థలు స్థాపించిన అతి తక్కువ కాలంలోనే, పటిష్టమైన విద్యా ప్రణాళికతో ముందుకు వెళుతూ అద్భుతాలు సృష్టించడం గొప్ప విషయమని అన్నారు.సృజన కాన్సెప్ట్ స్కూల్ లో పదవ తరగతి వరకు చదివి, ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనపరిచి స్కూల్ యాజమాన్యంతో సన్మానం అందుకోవడం ఎంతో గర్వకారణ మని కొనియాడారు. అనంతరం ప్రిన్సిపల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ చేతులతో పెంచిన మొక్కను తామే సన్మానించడం సంతోషంగా ఉందని ఈ అవకాశాన్ని కల్పించిన శ్రీ వశిష్ట కు విద్యా సంస్థకు ఆయన కృతజ్ఞతలు తెలియ జేశారు. ఎంపీసీ విభాగంలో 468 మార్కులు బైపిసి విభాగంలో 438 మార్కులు సాధించిన విద్యార్థులకు విద్యాసంస్థల చైర్మన్ శ్రీమతి లింగ మనేని ప్రమీల రాణి, జనరల్ మేనేజర్ వంశీ చంద్ర డీన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ , అసోసియేట్ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రపంచ మలేరియా డే సందర్భంగా భారీ ర్యాలీ




**.అల్వాల్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** ప్రపంచ మలేరియా డే సందర్భంగా అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ ఎంటమాలజిస్ట్ అనిల్ ప్రారంభించారు. డి సి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దోమల నియంత్రణ అరికట్టాలని, అవసరం ఉన్న చోట ఫాగింగ్ చేయాలని సిబ్బందికి కోరారు., పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీటిని నిలవకుండా చూసుకోవాలని, దోమలకు నిలయంగా మారకుండా పాత్రలపై మూతలు ఉంచుకోవాలని, దోమల నియంత్రణ మందులు, దోమతెరలు వాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. దోమలు నియంత్రణకు వారు ప్రతిజ్ఞ చేశారు. మున్సిపల్ కార్యాలయం నుండి ఈ సేవ వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డిసి శ్రీనివాస్ రెడ్డి జెండాను ఊపి ప్రారంభించారు.ఏఎంసీ నరసింహారెడ్డి, సూపర్డెంట్ స్వామి, ,ఎంటమాలజిస్ట్ వేలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘన నివాళులు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** పాతర్లపాడ్ గ్రామ బిజెపి యువ నాయకుడు భీమ గాని గణేష్ బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గురువారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని కుటుంబాన్ని ఓదార్చారు. మండల పార్టీ అధ్యక్షుడు పందిరి రామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, ఎండి అస్లాం, గుంటూరు వీరస్వామి, జిల్లా నాయకులు సలిగంటి వీరేంద్ర, మల్సూర్ గౌడ్, ధనుంజయ్ గౌడ్, సుసింధర్ రెడ్డి ,శశిధర్ రెడ్డి తది తరులు నివాళులర్పించారు.

## గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తాం

**-జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో ర్యాంకులు సాధించేందుకు కృషి**

**-మొదటి సంవత్సరంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించడం హర్షణీయం**




**కోదాడ, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** తమ విద్యా సంస్థ ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజ్ ను స్థాపించిన మొదటి సంవత్సరంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కోదాడ కు చెందిన ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి లు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో కాలేజ్ విద్యార్దులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన సందర్భంగా గురువారం కాలేజ్ లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జరిగిన సన్మాన కార్యక్రమంలో, అనంతరం జరిగిన ప్రెస్ మీట్ లో వారు పాల్గొని మాట్లాడారు. కోదాడ ప్రాంతంలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ఇంటర్ విద్యను అందించే లక్ష్యం తో తమ కాలేజ్ ను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఇందుకోసం కార్పొరేట్ కాలేజ్ లలో అనుభవం కలిగిన లెక్చరర్ల తో విద్యాబోధన చేయిస్తున్నట్లు తెలిపారు. విద్యాపరంగా కోదాడ లో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పి, కోదాడ ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించేలా తాము కాలేజ్ ను స్థాపించామని, కాలేజ్ నిర్వహణలో పూర్తిగా నైతిక విలువలు పాటిస్తున్నట్లు తెలిపారు. తమ పై నమ్మకముంచి తమ కాలేజ్ లో విద్యార్థులను చేర్పించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు పట్టుదల తో చదివి ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించడం హర్షణీయమన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు. వచ్చే సంవత్సరం ఐఐటీ మెయిన్స్, నీట్ పరీక్షలలో జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాలేజ్ ప్రిన్సిపల్ వేణు గోపాల్, వైస్ ప్రిన్సిపాల్ జీ వీ,పలువురు లెక్చరర్ల, సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్న ప్రభుత్వ గురుకుల టీచర్ పై చర్యలు తీసుకోవాలి

**మిర్యాలగూడ ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :**
ప్రభుత్వ గురుకుల గిరిజన పాఠశాలలో పనిచేస్తున్న వ్యక్తి బిఆర్ఎస్ పార్టీ కండువతో విలేకరుల సమావేశంలో హాజరైనడనీ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ దిలావర్ పూర్ ఎంపీటీసీ బెజ్జం సైదులు (సాయి) గురువారం మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు.